THE LEADING MORNING DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1924 102020 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 91

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	[illegible]
ఆరు నెలలకు	[illegible]
మూడు నెలలకు	[illegible]
విడిగా	[illegible]
ఆదివారం మాత్రం	[illegible]

మూడు నెలలకు తక్కువ ఉంటే [illegible]

తుది వేలం అమ్మకం

గోషామహాల్ స్టేడియంవద్ద హనుమాన్ గుడికి సమీపమున సిమెంటు రోడ్ పైగల 185 చ. గజముల వైశాల్యములో ఫౌండేషన్ ప్లాన్ గోడలతోగల ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో వ్యాధీనం చేయబడును. ఇప్పుడు ఈ ప్లాట్ హాజీమహమ్మద్ యామీన్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ కరీంవద్ద రు. 4500/-లకు అమ్మకానికి సరకులో వున్నది. అట్టి దానిని 15-5-66 ఉ. 10-0 గంటలకు తుది వేలం చేయబడును.

కమర్ అండ్ కంపెనీ

ఆక్షనీర్స్, హరిజాల్. 28-2-540

సంచికలు: 14 సంచిక: 121 హైదరాబాదు, ఆదివారం 12-5-1966 పుట 4 పేజీలు 7 పైసలు

భారతదేశం అణ్వాయుధాలు ఉత్పత్తి చేయాలి

కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గ సమావేశంలో పలువురి సూచన

న్యూఢిల్లీ, మే 11

అణుశక్తి రంగంలో శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ప్రభుత్వం కృషి చేయగలదని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలిపారు.

అణుశక్తి విజ్ఞానాన్ని పెంపొందించుకొనడంలోగల ఉద్దేశ్యం శాంతియుత అవసరాలకు అణుశక్తిని వినియోగించుకొనడమేనని అన్నారు ప్రధాని.

చైనా అణ్వాయుధ పాటవ పరీక్షలవల్ల దేశభద్రతకు పెరుగుతున్న ప్రమాదాన్ని గూర్చి ఈసమావేశంలో తీవ్రంగా చర్చించారు. ఈ చర్చలో పాల్గొన్న పదకొండు మంది సభ్యులంతా అణుశక్తి విజ్ఞానాన్ని మనము పూర్తిగా అభివృద్ధి పరచుకోవాలని దేశభద్రత అవసరాల దృష్ట్యా స్వల్పకాలంలో అణ్వాయుధాలనుతయారు చేసే స్థితిలోనికి మనం రావాలని తెలిపారు.

భారతదేశం పటిష్ఠ తన రక్షణ కొరకయి ఇతర దేశాలపై ఆధారపడే పనిలేదని ఎవరోనడ్చి మనను రక్షిస్తారని మనం ఎప్పుడూ తలచగూడదని స్వీయశక్తిని అభివృద్ధి పరచుకొనాలని ప్రధాని శ్రీమతి గాంధి సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించారు. ప్రభుత్వం అణుశక్తి రంగంలో పాంతేకిక శాస్త్రీయ విజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొనుటకు తన కృషిని ఇనుమడించగలదని ప్రధాని వివరించారు- శాంతి ప్రయోజనాలకే అణుశక్తి వినియోగించబడుతుందన్నారు.

ఈచర్చలో పాల్గొన్న ఒక సభ్యుడు యునైటెడ్ స్టేట్సు అణుశక్తి కమీషన్ చైర్మన్ భారత దేశము రూ. 25కోట్ల వ్యయముతో అణ్వాయుధాలను తయారు చేయగలుగుతుందని అన్నారని మరొక సైంటిస్టు భూగర్భ ప్రేలుడు ఆయుధాలను భారత దేశం తయారుచేసిన దాని ప్రభావములాలా ఉంటుందని అన్నారని తెలిపాడు-

మరొక సభ్యుడు ఈరోజుల్లో అణ్వాయుధాలు ప్రతిదేశానికి అవశ్యకమని ప్రపంచములో అదుపాజ్ఞాలు అణ్వాయుధాలను తయారు చేస్తున్నాయని అరబ్ రిపబ్లిక్ ఇజ్రాయిల్ అణ్వాయుధాలను తయారుచేయ ఆలోచిస్తున్నాయని ప్రమాద సమయములో మిగతా దేశాలు మనను ఆదుకుంటాయనే నమ్మకములేదని మనము మిత్ర దేశాలని అనుకుంటూమో అని మన శత్రువులకుగూడా మిత్రదేశాలు కావచ్చని అన్నాడు- భారత దేశము అణ్వాయుధాలకు కృషి చేయాల్సిన సమయము ఆసన్నమైందన్నాడు-

మరొక సభ్యుడు భారత దేశము అణ్వాయుధాలను తయారుచేయాలని అప్పుడే దేశరక్షణ శక్తి అలవడగలదన్నాడు- భారత దేశానికి అవసర సమయములో రష్యా యు నైటెడ్ స్టేట్సులు ఆదుకుంటాయని తలపడం భ్రమ అని దేశరక్షణ వ్యవస్థను పెంపొందించుకొనడానికి రూ 25 లేక 50 కోట్లు ఖర్చు చేసినా పరవాలేదన్నారు భారతదేశము అణ్వాయుధాలను తయారు చేసిన పూర్తి అగ్నేయ ఆసియా పై మంచి ప్రభావము పడగలదని రక్షణశక్తి పట్ల అందరి విశ్వాసం పెచ్చగలదని అన్నారు- భారతదేశ అణ్వాయుధాల కొరకై ఏ ఇతర దేశాలమీద ఆధారపడరాదని స్వయముగా ఉత్పత్తి చేసుకోవాలని తెలిపారు



అరకులోయలో నివసించే గిరిజనులు ఈనెల 10 వ తేదీన రవీంద్ర భారతిలో ప్రదర్శించిన దేశీయ జానపదనృత్యాన్ని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. రాజు తిలకించారు ఇదేరోజు తెలంగాణా ప్రాంతపు సిద్దీలు అబిసీనియన్ తెగ నృత్యాన్ని తెలంగాణా మహిళలు ప్రదర్శించిన బతుకమ్మ నృత్యాన్ని గూడా వీరు తిలకించారు ఢిల్లీలో వచ్చేఆదివారంనాడు జరిగే రిపబ్లిక్ దినోత్సవాలలో నృత్యరూపంగా ఎంపికకు ఈకార్యక్రమం ఏర్పాటు చేయబడినది

పరిమిత ప్రాంతాలలో పరిమిత అవసరాలకే డి. ఐ. ఆర్. నిబంధనలు

లోకసభలో హోంమంత్రి శ్రీ నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 11

అన్నిరాష్ట్రాలకు కాకుండా కొన్ని పరిహద్దు రాష్ట్రాలకే భారత రక్షణ నిబంధనల అమలును పరిమితం చేయుటకు ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదని హోంమంత్రి గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో తెలిపారు.

భారత రక్షణ నిబంధనలను గూర్చి ప్రభుత్వ భవిష్యత్ విధానాన్ని తెలుపుమని కొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు శ్రీ నందా సమాధానమిస్తూ ఏవైనా సమస్యలుగల పరిహద్దు రాష్ట్రాలలోనే డి ఐ ఆర్. నిబంధనలు అమలు పరచబడుతాయన్నారు. ఈపరిమిత ప్రాంతాలలోనైనా ఇవి కేవలము జాతీయ భద్రత నిమిత్తమే ఉపయోగించబడుతాయని ఇతర అవసరాలకు కాదని అన్నారు. డి ఐ. ఆర్. నిబంధనలు దురుపయోగపరచకుండా తగురక్షణలు కల్పించబడుతాయన్నారు. పరిహద్దు ప్రాంతాలలో భారత రక్షణ నిబంధనలను ఏయే అవసరాలకై వాడాలో తుణ్ణముగా మరింత చేయడము జరిగిందన్నారు కేంద్ర హోంమంత్రి.

పరిమిత ప్రాంతాలలో పరిమితమైన అవసరాలకై వాడారక్షణ నిబంధనలు దురుపయోగపరచకుండా చూడబడుతాయా? అని హోంమంత్రిని పి. సి. మా

అణ్వాయుధ దేశాలు అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టాలి

లేకపోతే భారతదేశం అణుశక్తిని శాంతితర అవసరాలకు వినియోగిస్తుందని విదేశాంగమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 11

అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టి, అణుయుద్ధ ప్రమాదం నుండి రక్షిస్తామని అణ్వాయుధాలున్న దేశాలు అణ్వాయుధాలు లేని దేశాలకు హామీ ఇవ్వటంతో శాంతేతర అవసరాలకు అణుశక్తిని వినియోగిస్తామని భారత దేశం హెచ్చరిక చేసింది

రాజ్యసభలో ప్రకటనమూలకి దేశ స్వవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈవిషయాన్ని చెప్పారు.

చైనా ఉదజని బాంబును ప్రయోగించడము వలన యేర్పడిన పరిస్థితిపై సభవారి దృష్టికి తీసుకొని రాజ్యసభలో చేసిన సభ్యులు ప్రతిపాదించారు దానికి సమాధానము చెబుతూ శ్రీ స్వరణ్‌సింగ్ భారత అణుశక్తి పథకాల విధానాన్ని ప్రభుత్వం తరచు మారుతూ వస్తుందని అన్నారు- మనం అణ్వాయుధాల ఉత్పత్తికి పూనుకోవటంవలన అణ్వాయుధ ఉపయోగాన్ని నిషేధించేట్లు చేయటంవల్ల ప్రయోజనముంటుందని

చైనా అణ్వాయుధదాడిని రక్షణకు భారతదేశం ఎవరితో సైనికసహకారం చేసుకున్నదా, లేక తానే అణ్వాయుధాలను చేసుకొంటుందా అని శ్రీ ముల్కాగోవిందరెడ్డి ప్రశ్నించారు

అణ్వాయుధవ్యాప్తిని అరికట్టుటకు ఐక్యరాజ్యసమితి చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని, అణ్వాయుధరహిత కవచపు ఒప్పందాన్ని చూడాలని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

అణ్వాయుధాలు లేని దేశాలుసంపాదించటంవలన జాతీయ అవసరాలకు సరిగా జాతీయ అవసరము లేదని అణ్వాయుధ దేశాలు హామీనివ్వాలని విదేశాంగ మంత్రి అన్నారు. అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టలేకపోతే, ఏ ఐదు దేశాలు వాటి ఉత్పత్తి పూనుకొంటాయని, అదుర్లల్లో అణుయుద్ధ ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.

దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని అణ్వాయుధాలకు, తదితర మారణ ఆయుధాలకు నిలయంగా చేయరాదని 1959-60 లో అమెరికా మరి 11 దేశాలు ఒక సంధిమీద చేసి వాళ్లు చేసుకున్నాయి.

సమితి సర్వ ప్రతినిధి సభ 1963 అక్టోబరులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానం పరంగా, అంతరిక్షంలో అణ్వాయుధాలను, తదితర మారణాయుధాలను ఉంచకుండటానికి సభ్య దేశాలు అంగీకరించాయి.

ప్రభుత్వమునుండి చెడును తొలగించడానికి పోరాడాలి

పరులకు ఆచార్య కృపలాని విజ్ఞప్తి

జగదల్పూర్, మే 1

కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ వాయకులు కేవలం అవకాశవాదులుగా మారిపోయారని ఆచార్య కృపలాని గత సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగసభలో కఠినంగా విమర్శించారు.

ఇన్దర్ సహాయకసంఘం పెనిడెంటుగా వున్న ఆచార్య కృపలాని కాంగ్రెస్ పాలక వర్గాన్ని విమర్శిస్తూ ఈ వాయకులు సంస్థ అశయాలను తొక్కివేస్తూ విమర్శించారని అన్నారు.

ప్రభుత్వంలో నుండి సమాజంలో నుండి ఈ అవినీతిని తొలగించడానికి పరులు కష్టపడుతూ పోరాడవలసి దని ఆయన తెలిపారు.

ఇన్దర్ ఆల్లర్లను పైవిచారణ జరుపుతున్న పాండే దర్యాప్తు కమిషన్‌కు వాస్తవాలు చెప్పడానికి ప్రజలు ధైర్యముగా ముందుకు రావాలని ఆచార్య కృపలాని విజ్ఞప్తి చేశారు.

రాయపూర్‌లో ఇద్దరు జనసంఘ శాసనసభ్యుల అరెస్టు

భూపాల్, మే 11

ఉద్యోగ నిర్వహణలోపాలు ప్రజా సేవకుడిపై దౌర్జన్య చర్యలు పూనుకున్నారనే ఆరోపణపై నేడు రాయపూర్ జిల్లాలోని ధమతారీ గ్రామములో జనసంఘం శాసనసభ్యులు శ్రీ పండరీరావు దత్త, శ్రీ యశ్వంత రావుమెహ్రాలను పోలీసులు అరెస్టు చేశారు.

వీరిద్దరిని వ్యక్తిగత పూచీకత్తుపై అతర్వాత విడుదల చేశారు.

మధ్యప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ యస్. పి. శ్రీ శాశ్వత పోలీసులకు చేసిన ఫిర్యాదుపై ఈఅరెస్టులు జరిగినవి.

చైనా ఉదజని బాంబు ప్రయోగం

ఊరధాంట్ విచారం: కమ్యూనిస్టు అతివాదుల చైనా సమర్థన

న్యూఢిల్లీ, మే 11

చైనా మూడో అణుప్రయోగంపట్ల సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ తమ తీవ్ర విచారాన్ని వ్యక్తంచేశారు.

అణ్వాయుధాల ప్రయోగాలు ఎవరుచేసినా మానవజాతి క్షేమంపట్ల అత్యంత ప్రమాదకరమని ఆయన విమర్శించారు

నేపాల్ వ్యాఖ్య

చైనా అణుప్రయోగంపట్ల విచారంలో ముంచెత్తినదని నేపాల్ విదేశాంగశాఖ నేడు తీర్మాన పెల్లడించినది.

పాక్ అధికారుల సంతృప్తి

పాకిస్తాన్ రాజకీయాధికారులు చైనా మూడో అణుప్రయోగపట్ల తమ సంతృప్తిని వ్యక్తపరచారు

పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు అధికార స్థాయిలో వ్యాఖ్యానించడానికి సాహసించలేదు.

అణుశక్తిగల దేశాలలో చైనా అణుశక్తి వృద్ధిపొందడం అవసరమని, అమెరికా పెదరింపులకు ఇది అంతాయింపు కాగలదని వీరు అభిప్రాయం వ్యక్తంచేశారు.

అతివాద కమ్యూనిస్టు సమర్థన

అమెరికన్ పెదరింపుల దృష్ట్యా తన రక్షణకోసం చైనా అణుబాంబులను తయారుచేసుకోడంలో తప్పులేదని భారత అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి తన అభిప్రాయం ప్రకటించాడు.

ఒక వేళ అణ్వాయుధాల దాడికి భయపడి భారతదేశం కూడా అణుబాంబులను తయారుచేస్తే తమ పార్టీ అడ్డుపెట్టదని ఆయన అన్నారు.

చైనా అణ్వాయుధాలతో భారత పైదాడిచేయదని శ్రీ రామమూర్తి విశ్వాసం వెలిబుచ్చాడు

కలకత్తాలో జరుగుతున్న సి పి ఐ పొలిటిబ్యూరో సమావేశాన తరం ఆయన విలేకరులతో ముచ్చటిస్తూ పైఅభిప్రాయం వెలిబుచ్చారు.

రౌఎన్‌లై అత్మ సమర్థన

చైనా తన అణ్వాయుధాలను ఇతరులను బ్లాక్ మెయిల్ చేయడానికి వినియోగించదని, అణ్వాయుధాల తయారి కేవలం చైనా రక్షణకోసమే నని చైనా ప్రధాని రౌఎన్‌లై ప్రకటించాడు.

చైనా అణ్వాయుధాలతో ప్రపంచాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నదని అమెరికాచేసిన విమర్శకు బదులై ఒకవిధంగా చైనా మూడవ అణ్వాయుధాన్ని ఉద్దేశించాడు.

రేడియో ధార్మిక కిరణాల ప్రభావం

చైనా ఉదజని బాంబు ప్రయోగం వల్ల ప్రపంచంలోని ఉత్తర ఉష్ణ మండలంలోవున్న ప్రాంతాలకు రేడియో ధార్మిక కిరణాల ప్రభావం వుండగలదని అమెరికన్ అణుశక్తి నిపుణులు అంచనా వేస్తున్నారు

ఈ ప్రాంతాలలో చైనా ఎగువ భాగం జపాన్, కెనడా దిగువ భాగం అమెరికా, యూరోప్, సోవియట్ యూనియన్, ఉత్తర ఆఫ్రికా, మధ్య ప్రాచ్య ప్రాంతాలు వుండగలవని నిపుణులు చెబుతున్నారు.

జూబిలీహాలులో అగ్నిప్రమాదం

కాపాడండి అస్తికి నష్టం

హైదరాబాదు, మే 11

అంతర్జాతీయ లెజిస్లేటివ్ కౌన్సిలు అగ్నిప్రమాదం సంభవించి చాలా నష్టం జరిగింది.

నేటిఉదయం దేవాదాయాల బిల్లు పరిశీలనకు నియమించబడిన సెలెక్టు కమిటీ సమావేశం జరుగుతుండగా ఈ ప్రమాదం సంభవించింది.

కౌన్సిల్ నిస్సు ఎయిర్ కండిషన్ ప్లాంటులో ప్రారంభమైంది విద్యుత్ పారంలో షార్టు సర్క్యూట్ వల్ల ఇది ఉత్పన్నమైనట్లు చెబుతున్నారు దీన్ని చూచిన సభ్యులు వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేశారు అయినప్పటికి హాలంతా పొగకమ్ముకొన్నది.

లక్ష రూపాయలు ఖరీదు చేసే యంత్రాలు పాడయిపోయింది కన్నవనూ తదితరులు కొంతనష్టం కలిగింది.

చైర్మన్ గదిని, సెక్రటరీ గదులు పగులగొట్టి వాటిలో విద్యుత్తును వెలిగించారు.

జూబిలీహాలును 1936లో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు నిజాంపరిపాలనయొక్క 25వ వార్షికోత్సవాన్ని ఆరుపుటకు దీన్ని నిర్మించారు.

నాగాలాండ్ శాంతి కమిషన్

బాప్టిస్టు కౌన్సిల్‌చే ఏర్పాటు: అజ్ఞాత నాగాలు పంచయం

దిమపూరు, మే 11

నాగాలాండులోని బాప్టిస్టు చర్చి కౌన్సిల్ వాయకులు సమావేశమై ఐదుగురు సభ్యులతో నాగాలాండ్ శాంతి కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

శాంతి సాధనలో తమతో సహకరించమని నీవు నాగాలాండ్ ప్రజలకూ, ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేశారు.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నందకృష్ణ చౌదరి, మాజీ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ డి. శ్రీమతి లక్ష్మీమీనన్, మొకోక్‌చుంగ్ కూకళాశాల మాజీ ప్రిన్సిపాల్ మయన్‌గొంగ్, శ్రీయుతులు నివుళా, విశోల్ అంగ్మీలు ఈ కమిషనులో సభ్యులుగా వున్నారు

వీరు అజ్ఞాతనాగాలను కలుసుకొని కమిషన్ నియమాలను గూర్చి తెలిపారు.

చంద్రలోకంలో యుద్ధకాండ నిషేధానికి దేశాలమధ్య సంధి

జనరల్ పెసిడెంటు జాన్సన్ ప్రతిపాదన

సాన్‌అంటానియా (టెక్సస్), మే 11

అంతరిక్షంలో జరిపే పరిశీలనలు పరిశోధనలు శాంతియుత ప్రయోజనాలకోసం మాత్రమే జరగాలనీ, చంద్రగోళాన్ని తదితర గ్రహాలనూ ఆయుధాల పరీక్షకు, యుద్ధ వ్యూహాలకు ఎవరూ వినియోగించరాదనీ, అక్కడ ఎవరూ ఆయుధాలు నిల్వచేయరాదనీ నిర్దేశించే సంధి ఒకటి జరగాలనీ, అటువంటి సంధికోసం అమెరికా చేసే కృషిలో ఐక్యరాజ్య సమితి సహకరించాలనీ ప్రెసిడెంట్ జాన్సన్ కోరుతున్నారు.

ఇటువంటి సంధి విషయమై సమితి కాలూకు ఇంగకు పంపించిన సంస్థ ఆధ్వర్యాన ప్రత్యేక సంతకర్తలతో చర్చలు జరుపవలసిందిగా సమితి కోరవలసినదిగా శ్రీ ఆర్థర్ గోల్డుబర్గును కోరుతున్నట్లు అని శ్రీ జాన్సన్ శనివారం, వైట్‌హౌస్ వెలువరించిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రెసిడెంట్ జాన్సన్ కొంతకాలంగా ఇటువంటి సంధి అవసరాలను గురించి తన సలహాదారులతో సంప్రతింపులు జరుపుతూ వస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సమితిలో అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ గోల్డుబర్గు గత సంవత్సరం సమితి సమావేశాలలో, ఇటువంటి సంధి గురించి అమెరికాకుగల ఆసక్తిని విపరిస్తూ రాశారు ప్రసంగాలు చేశారు.

అమెరికా ఈ విషయమై జరిపిన అనేక పరిశీలనలు ఆధారంగా ఇప్పుడు జటువంటిది చేయవలసిన సమయం అసన్నమైనదిగా అని ప్రెసిడెంట్ భావిస్తున్నారని శనివారం వాషింగ్టన్ అధికారులు అన్నారు.

దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని అణ్వాయుధాలకు, తదితర మారణ ఆయుధాలకు నిలయంగా చేయరాదని 1959-60 లో అమెరికా మరి 11 దేశాలు ఒక సంధిమీద చేసి వాళ్లు చేసుకున్నాయి.

సమితి సర్వ ప్రతినిధి సభ 1963 అక్టోబరులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానం పరంగా, అంతరిక్షంలో అణ్వాయుధాలను, తదితర మారణాయుధాలను ఉంచకుండటానికి సభ్య దేశాలు అంగీకరించాయి.

ఇండియాలో అమెరికా పి.ఎల్. నిధులు రు. 398 కోట్లు

న్యూఢిల్లీ, మే 11

1966 మార్చి ఆఖరువరకు భారత దేశంలో పి. ఎల్. 480 నిధులకింద యు. ఎస్. ప్రభుత్వంవద్ద ఖర్చుచేయకుండా మిగిలిఉన్న ధనం రు. 398 కోట్లు అని పి ఎల్ 480 నిధుల పర్యవేక్షకుడు శ్రీ ఆర్థర్ డీన్ తెలిపారు.

ఈ నిధులు ఖర్చుచేయడంలో ఆలస్యం జరగడానికి కారణం ఇవి ఖర్చుచేయడానికి ప్రణాళికలు రూపొందించడమే అని ఆయన అన్నారు.

విజయవాడ సమీపగ్రామాల్లో అగ్నిప్రమాదాలు

8 మంది మృతి, విశేషంగా ఆస్తినష్టం

విజయవాడ, మే 11

విజయవాడ జిల్లాలోవున్న అనేక గ్రామాలలో గడచిన రాత్రి అగ్ని ప్రమాదాలు సంభవించిన ఫలితముగా 7గురు స్త్రీలు, ఒక బాలుడు ప్రాణాలు కోల్పోయారు పందలపాడు తాటాకు గుడిసెలు, పెంకుటిళ్లుకూడా కాలిపోయాయి.

విజయవాడఅగ్నిమాపక దళాలకు ఒకేసారి పలుచోట్లనుండి 11 పిలుపులు రాగా కొన్నిచోట్లకు మాత్రమే తమదళాలు చేరుకోగలిగాయి సహాయాలు కోల్పోయిన ఆర్థిక మంత్రి శ్రీ చిత్తూరి చౌదరి నేడు రాజ్యసభలో తెలిపారు.

యు. ఎస్. భారతనిధి కింద ఇంత పెద్ద మొత్తం ఖర్చుచేయడంవల్ల భారత ఆర్థిక వ్యవస్థపైనేదో ప్రభావం పడిందనగా ఉంటుందని ప్రశ్నించగా ఈ నిధికింద చేయబడే ఖర్చు వివరాలు ఇంకా రూపొందించబడలేదన్నారు. మన ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ఈ నిధి ఖర్చు ఏర్పాట్లు త్వరలోఅయ్యేటట్లు చూస్తామన్నారు.

దర్శం పట్టణమునుండి ఒక అగ్నిమాపక వాహనాన్ని పిలిపించారు,

ఇక్కడికి 7మైళ్ళ దూరంలోవున్న పెనుమలూరు గ్రామంలో హరిజన వాడలోని దాదాపు అన్ని గుడిసెలు కాలిపోయాయి దగ్గరలోని 50 పెంకుటిళ్ళు కూడా అగ్నిప్రమాదానికి లోనై కాగా తీసుకు స్త్రీలు చనిపోయారు.

ఈఅగ్ని ప్రమాదంలో వీరప్రజల ధాన్యం, పశుగ్రాసం, ఇతర ఆస్తి అంతా కాలి బూడిద ఐపోయింది.

కృష్ణలంకలో నిన్న సాయంత్రం నిప్పుఅంటుకొని దాదాపు అన్ని గుడిసెలు పరశురామపేట కాగా ఒక ముసలి స్త్రీ, ఒక బాలిక అవుతైనారు.

ఇక్కడికి 15మైళ్ళ దూరములోవున్న మల్లిపాలెం గ్రామంలో కూడా నిప్పు రేగి 8 ఇళ్ళు కాలిపోయాయి.

అంజలి

ఉదయం 9 గంటలకే టికెట్లు కొనుగోలు చేయండి

ఫోన్ 74812

ప్రతిరోజు ఉ॥ 10.30 గం॥

ప్రతిజ్ఞ

తా: కాంతారావు సావిత్రి, గిరిజ, రాజబాబు, రమణారెడ్డి, గుమ్మడి.

రేట్లు: 60 పైసలు 1.10 మ. 1.40 బాల్కనీ 1.80

19 వ సంయుక్త వారం

శ్రవణపేయమైన పాటలు గల చిత్రం

కల్పనాలోక్స్

కాజల్

(ఈస్టుమన్ కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని, హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్‌మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ-హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు రీగల్ లక్ష్మి

కారంగాబాద్ గుల్బర్గా

కారదా గుల్బార్

బాంకెడ్ యం. థియేటర్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదల

10 వ సంయుక్త వారం

కొత్త పద్ధతిలో శ్రవణయోగ్యమైన పాటలు గల చిత్రం

మినర్వా పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, జీవన్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖండ్ మహల్

(వర్‌కండిమ్మ), హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలో అడ్వాన్సుగా టికెట్లు రిజర్వుచేసుకోండి

మరియు ఆశోక్ శ్రీవిజయ

నిజామాబాద్ హన్మకొండ

రీగల్ - లాతూర్

తదుపరి మార్పు:

రీగల్ - కారంగాబాద్

ఆశోక్ రేపాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

కృష్ణలంకలో అగ్ని ప్రమాదం

800 గుడిసెల అహుతి

విజయవాడ, మే 11

కృష్ణలంక ప్రాంతములో మూడు వందల గుడిసెలు నిన్న జరిగిన అగ్ని ప్రమాదములో కాలి పోయాయి.

అగ్నిమాపక దళం వారువచ్చి, కనీసం అగ్ని యితర ప్రాంతాలకు విస్తరించకుండా చూడగలిగారు.

గత పాలుగు రోజులుగా విజయవాడలో గాడ్పులు వీచుతున్నాయి. ఉష్ణోగ్రత 48.7 (సి) దాటింది.

ఈ నెల 12 మాన విశాఖ పంచాంగం

వైశాఖ కృష్ణ అష్టమి

పూర్తి శ్రవణం ఉ 7-33

ఉప 12-8 మొ: 1 55 వరకు

(శ్రీవిజయనామ సంవత్సరం : 22-2-1888)

12 5-1966 గురువారము

సోలాపూర్ వ్రతిక

12 మే గురువారం

మూడవ కూటమి

అనుకొన్నట్లే కమ్యూనిస్టు చైనా మూడవ కూటమిని ప్రోత్సహించింది. ఈసారి ప్రేల్చించి ఉదజనికాంబు.

అగ్రరాజ్యాల నుండి చిల్లరగా జ్యాలలవరకూ చైనా ప్రయోగాన్ని ఖండించాయి. ఈ ప్రయోగం అంతర్జాతీయ రంగంలో తీవ్ర సంచలనాన్ని కలిగించగలదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ అన్నారు. చైనా అణ్వస్త్ర పరీక్ష భారతదేశానికి ప్రమాదకరమని మన విదేశాంగ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్ అన్నారు

జినీవాలో నిరాయుధీకరణ సమావేశానికి హాజరైన ప్రతినిధులంతా ఈ ప్రయోగాన్ని ఖండించారు.

అణుబాంబు ప్రయోగం జరగటం ప్రపంచంలో ఇది తొలి సారికాదు. తొలి ప్రయోగాన్ని జపాన్ అమెరికా, తన ధాటిని ప్రదర్శించాలన్న ఆశాంతతో; రెండవ ప్రపంచ యుద్ధములో జపాను ఓటమిని అంగీకరించిన తర్వాత కూడా, ఆ దేశ భూభాగంమీద బాంబులు వేసి వేలమందిని తప్పట్టపెట్టుకున్నది. నాటినుండి నేటివరకూ క్రమంగా ప్రయోగాలు జరుపుతూ, అణ్వస్త్రాలను పెద్ద యెత్తున ఉత్పత్తి చేస్తున్నది; నేటికి అణ్వాయుధ సంపత్తిలో అగ్రగామి రూపొందింది. రష్యా కూడా అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచాన్ని ఎలుసార్లు భస్మీపటలం చేయటకు తగినన్ని అణ్వాయుధాలను పేర్చుకుని కూర్చున్న దేశాల వల్ల ప్రపంచానికి లేని ప్రమాదం. చైనా జరిపే ప్రాథమిక ప్రయోగాల వల్ల ఎంతవరకు ఉంటుంది అన్నది విచారణీయం.

తాము అణ్వాయుధాన్ని ఝుళిపించి ప్రపంచాన్ని బెదరించం అంటున్నారు చైనా నాయకులు. ఇది ఆత్మరక్షణకే ఉపయోగిస్తామనీ తమంత తాము ముందుగా ఈ స్త్రాన్ని ప్రయోగించమనీ ప్రకటించారు. ఈ నిశ్చయానికి చైనా కట్టుబడివుంటే అంతకున్న కోందగిందేముంటుంది?

ఉన్న దేశాలుండగా మరొక దేశం అణ్వస్త్ర ధారణ కావటం ఆందోళన కలిగించక మానదు. ముందుగా అణ్వస్త్రాలను కూర్చుకని కూర్చున్న అమెరికా, రష్యాలవల్ల లేనిప్రమాదము ఇపుడు ప్రయోగాలు జరుపుతున్న చైనా వల్ల ఉంటుందా అని మనం పరిశీలించవలసి వుంటుంది.

ప్రపంచ శేయస్సు దృష్ట్యా అణ్వాయుధాల నాశనంచేయాలని ఆశిస్త



కువైట్‌లో భారత ప్రతినిధి వర్గం

బీరూట్, మే 11

భారత పారిశ్రామిక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడికి వచ్చింది. కువైట్-భారత దేశాల ఆర్థిక సహకారాన్ని గూర్చి ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది.

ఈ ప్రతినిధివర్గం కువైట్ వాణిజ్య పారిశ్రామిక, ఆరోగ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రులను కలుసుకొని చర్చలు జరుపుతారు.

వరంగల్, హనుమకొండ ప్రభుత్వ శిక్షణ కళాశాల, కార్యాలయం

విద్యా శాఖ ప్రకటన

సత్వీసులో శెలవట్టి, బోధనైడ్ ముల్కీ గ్రాడ్యుయేట్ల నుండి 1966-67 విద్యాసంవత్సరమునకు వరంగల్ ప్రభుత్వ శిక్షణ కళాశాలలో బి.ఎడ్. తరగతి (కొత్త వారి) లో ప్రవేశమునకై 10-6-66 వరకు నిర్ణీత ఫారంలో దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు అవసరమైన వివరములు వరంగల్ ప్రభుత్వ శిక్షణ కళాశాల కార్యాలయం నుండి 50 పైసల చలాన్ రసీదుతో రిజిస్టేషన్ పంపినా పంపవచ్చును. 1966-67 సంవత్సరానికి వరంగల్ ప్రభుత్వ శిక్షణ కళాశాలలో బి ఎడ్. కోర్సు ప్రవేశమునకై దరఖాస్తు ఫారం రుసుము. ప్రాస్పెక్టసులు ఇతర అంశములకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు "XXII నిద్య-ఇ-ఇనరల్-ఇ- ఇతర పద్దు కింద చెల్లించవలెను. మరియు తగినన్ని స్టాంపులుగల స్వంతఅడ్రసుగల కవరు జతపరుచవలెను మరే ఇతరవిధంగాను పంపించుటకు అంగీకరించబడదు.

నిర్ణీతఫారంలో తప్ప ఏ ఇతర దరఖాస్తు పరిశీలించబడదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జారీచేయబడిన నిబంధనల ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరుగును. ఎంపికైన అభ్యర్థుల జాబితా కళాశాల నోటీసుబోర్డుపై ప్రకటించబడును. ఎన్నిక ఫలితం తెలుసుకొనుటకు అభ్యర్థులు తమ స్వంత ఏర్పాట్లు చేసుకోవాలి. దరఖాస్తుపెంట స్వంత అడ్రసు కవర్లు జతపరచేయెడల ఫలితములు అభ్యర్థులకు వ్యక్తిగతంగా తెల్పబడును.

ప్రిన్సిపాల్, ప్రభుత్వ శిక్షణ కళాశాల
వరంగల్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వైపు మీరు చిన్న తనములో కుడుగా తిరిగినను, లేక వయస్సు కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా శరీరానికైన నుండులను తీసుకొనుట వలన రోగము వయసు కారణముగు రెండిన రెండల ఈ పరమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు అనే విధముతైన గుప్తరోగము అను వయసుయైన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

వరముల యొక్క ఐశ్వర్యతకు ముందులవలెనే కాక, విద్యుత్తు యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సం॥పడింపు నిమిత్తము... ఉ॥ 6 గం॥ నుండి 1 గం॥, సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు పక్కనుండి
సికింద్రాబాద్.



హైదరాబాదు-ఎ

శుక్రవారం మే 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-10 భక్తిరంజని, 6-40 అంబా. 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 తెలుగు, 7-15 గాంధి మార్గం (విజయవాడ నుండి రిలే), 7-40 విరామ సంగీతం 7-45 సంగీత శిక్ష 8-00 అంబా, 8-15 హిందీ; 8-30 యస్ యస్ పెన్సైలియాల్ 9-00 జాతీయ వరణ మాచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే) 12-30 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 అంబా, 1-50 తెలుగు, 2-00 వాతావరణ మాచన, బృంద గీతాలు 2-10 ఉర్దూ, 2-20 ప్రాదేశిక సంగీత, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 5-50 పదవతనము 6-00 అంబా 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), హైదరాబాద్ కడపటి మాత్రమే 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగు, 7-15 దీక్ష, (విజయవాడ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 అయిదేరి రూపకం 7-45 సంగీత కచేరి (విజయవాడ నుండి రిలే) 8-50 పార్లమెంటులో నేడు 8-55 ప్రస్తుతాంశం, 9-00 అంబా, 9-15 ఉర్దూ, 9-30 సాహిత్యనందిని నవ్య కవిత చాని సభూప ఆదర్శాలు చర్చ స్వీయకవిత 10-00 ఎమ్. ఎస్. పెన్సిలియాల్ 10-30 అంబా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎవలె, 7-45 వర్తమాన సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె, 2-10 వాద్య సంగీతం, 2-20 హైదరాబాదు ఎవలె, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె, 7-00 తెలుగు, 7-15 హైదరాబాద్ ఎవలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎవలె, 10-35 వాతావరణ మాచన, జనగణమన, ప్రసార సమాప్తి.

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎరువుల కర్మాగారాలు

లక్నో, మే 11

త్వరలోనే ఉత్తర్‌ప్రదేశ్‌లో రెండు ఎరువుల కర్మాగారాలు నెలకొల్పబడుతాయి. "గోరఖపూర్, కొమ్మూరుల్లో నిర్మించటం జరుగుతుందని తెలుస్తున్నది.

మీరజ్‌పూర్‌లో గూడా ఒక ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని అయితే ఇంతవరకూ, కేంద్రంనుంచి ఆమోదం లభించలేదని అధికారులు తెలియపర్చారు. పబ్లిక్ రంగంలో తలపెట్టబడే ఈ కర్మాగారం పొగ్గునుండి ఎరువును ఉత్పత్తి చేసే విధానానికి ప్రాముఖ్యమిస్తుంది. ఇదిగాక సహకార రంగంలో మరో ఎరువుల కర్మాగారాన్ని నిర్మించటానికి ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

గోరఖపూర్‌లో నెలకొల్పబడుతుందనుకుంటున్న కర్మాగారం 1,05,600 టన్నుల అమ్మోనియాను, 1,79,800 టన్నుల యూరియాను ఉత్పత్తి చేస్తుందని, కాన్పూర్‌లో హంతీ సమీపంలో నెలకొల్పబడే కర్మాగారం 8 లక్షల టన్నుల కృత్రిమ అమ్మోనియాను, 4.5 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేయటానికి నిర్దేశించబడుతుంది. ఇదిగాక ఈ కర్మాగారంలో 2500 టన్నుల పోలిక్ సంచులు గూడా ఉత్పత్తి చేయబడుతాయి.

(యు. పి. యస్.)

ఉపన్యాసకులకు ఉపయోగపడే కొత్త పరికరం

లండన్ మే 11

ఉపన్యాసాలు చేసేవారికీ, పాఠశాలలకూ, వాహనాల రాకపోకలను అదుపులో పెట్టేవారికీ, రేడియోలో పనిచేసేవారికీ, వేలం అమ్మకాలలో పనిచేసేవారికీ, పాటకచేరీలవంటి వాటికీ కొత్త పరికరాన్ని బిటన్‌లో ఒకసంస్థ మార్కెట్‌లో ప్రవేశపెట్టనది. దీనిని ఒక చోటునుంచి పరోక్ష పోటుకు మరొకంగా తీసుకువెళ్ళవచ్చు; చూడడానికి ముచ్చటగా ఉంటుంది.

శబ్ద విస్తరణ పరికరం ప్రత్యేకంగా తయారుచేసిన 27 ఎమ్ ఎమ్ స్పీకర్లు అన్నిటికలూ విడివిడిగా చేసే మైక్రోఫోన్-అవన్నీ ఒకే పెట్టెలో ఉంటవి. దీని బరువు 42 పౌండ్లు మాత్రమే.

పైన వివరించిన పనులకు మాత్రమే కాక ఇంకా చాలా పనులకు ఈ యూనిట్ ఉపయోగపడుతుంది.

....

కృష్ణా డెల్టాలో 1.5 లక్షల ఎకరాలలో రెండవపంట

మద్రాసు, మే 11

1965వ సంవత్సరం నవంబర్ మాసమునుండి, 1966వ సంవత్సరం నవంబర్ మాసమువరకూ, మొత్తము రెండులక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రానికి సప్లయి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము ఒప్పుకొన్నదని ఆహార మంత్రి శ్రీ ఎ. నిరుపమ్యా రెడ్డి చెప్పారు. గత సంవత్సరం వీరు లక్షల టన్నులు సప్లయి చేసినట్లు కూడా వీరు చెప్పారు.

వాగ్దానం చేసిన దానిలో లక్ష 80 వేల టన్నులు ఇప్పటికే సప్లయి చేసినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

కృష్ణా డెల్టాలో గత సంవత్సరము రెండవపంట పండుగు లక్షల ఎకరాలలో వేయగా, ఈ సంవత్సరం 1.5 లక్షల ఎకరాలలో మాత్రమే వేసినట్లు చెప్పారు.

—

ప్రత్తిపంట తగ్గించి ఆహార పంట పెంపు

అమెరికా సూచన మనపత్రి

పరిశ్రమకు హానికరమని

విజ్ఞుల భావన

న్యూయార్కు, మే 11

భారత దేశములో ప్రస్తుతం ప్రత్తి పండిస్తున్న భూభాగాన్ని ఆహార పంటలకు మరల్చి, అవసర మయిన ప్రత్తిని తనవద్ద కొనుమని అమెరికా భారతదేశానికి సూచించినట్లు తెలియవస్తున్నదని పి. టి. ఐ. వార్తా సంస్థ విలేఖరి తెలుపుతున్నారు.

ఈ విషయాన్ని తాము పరిశీలిస్తున్నట్లు భారతదేశం తెలిపింది.

అమెరికా సూచన అమలు జరిగితే ఇతరత్రా కొన్ని కొత్త పరిణామాలు సృష్టించావటానికి తోడు, భారతీయ పత్రిపరిశ్రమకు దెబ్బతినే ప్రమాదం వస్తుందని పారిశ్రామిక వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు.

గుంతకల్లులో శ్రీ బాపూజీ కళాసమితి ఎన్నికలు

గుంతకల్లు, మే 11

గుంతకల్లు పట్టణకాంగ్రెసు కార్యాలయమునందు ఇటీవల శ్రీ బాపూజీ కళాసమితి కార్యవర్గ సభ్యుల సమావేశము జరిగినది. శ్రీ బాపూజీ కళాసమితి అధ్యక్షులుగా పట్టణ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీ టి వి లక్ష్మణకుమార్, కార్యదర్శిగా శ్రీ యస్ యూనుసు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె హనుమప్ప, కోశాధికారిగా శ్రీ కేసోజీరావు, సమితి డైరెక్టరుగా శ్రీ టి సాదిక్‌ను ఎన్నుకోవడము జరిగినది మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు యం. గురుప్రసాద్, కె. పంచిరెడ్డి, యం. మేకపల్లి, పి విజయరావు, బి. గురుస్వామి యం వీరన్న (బి.యస్.పి) మరో ఆయిదుగురిని సహాయ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సభా నంతరమున శ్రీ రఘువాధ పింగ్‌గారు వందనసమర్పణచేశారు.

నూతన సిమెంటు కర్మాగారాల ఏర్పాటు

అభివృద్ధి తగినంతగా లేదని

పరిశ్రమల మంత్రి అనంతృప్తి

న్యూఢిల్లీ, మే 11

కొత్త కర్మాగారాల ఏర్పాటులో సిమెంటు పరిశ్రమ తగినంత ప్రగతిని సాధించలేదని పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు.

పలువురకు నూతన కర్మాగారాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చినా ఇంతవరకూ సాధించిన అభివృద్ధి బహు స్వల్పమన్నారు సిమెంటు కర్మాగారాలు నిర్మించే కంపెనీలకు ఇంతవరకూ ఆర్డర్లు రాలేదన్నారు.

4వ సంయుక్త వారం

(భారత ప్రభుత్వంచే అవార్డు సర్టిఫికెట్ పొందిన చిత్రం)

నవకేతన్ ఇంటర్నేషనల్ వారి:

* గైడ్ *

(న్యూయార్క్‌లో ప్రాపెస్ కాబడి ప్రింట్లు తయారు చేయబడినవి)

నిర్మాత: దేవానంద్ | దర్శకత్వం: విజయానంద్ | సంగీతం: ఎస్. డి. బర్మన్

కా॥ దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, లీలా చిట్నీస్, జాగీర్ దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులా రాణి.

ప్యాలెస్ (హైదరాబాద్) | అజంతా (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 2-45, 6-0, 9-30.

రెండు థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

కాంప్లిమెంటరీలు రద్దు

ప్రారంభమున తప్పక చూడండి:

మరియు లిబర్టీ-వాంబేడ్ | మోహన్-బారంగాబాద్

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

16వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి

దీపక్-హైదరాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-30

మరియు రోజ్-కరీంనగర్

ప్రభాత్-ఖమ్మం

నేడే చూడండి | నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయా మూవీస్ వారి పిక్చర్స్ వారి

నవరాత్రి

జ్ఞాన ఏవిసుబ్బారావు మక్కువటి రామారావు

వసంత్ (హైదరాబాద్) | అలంకార్ (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రామా-వరంగల్ | పిక్చర్ ప్యాలెస్-విశాఖపట్నం

-నవయుగ

విజయవంతమైన 4 వ సంయుక్త వారం

ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం

తెలుగులో హాస్య ప్రధాన చిత్రాలు చాలా తక్కువ ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం ఆంధ్రుల నందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య ప్రధాన సాంఘిక చిత్రం



బల్లపాటి: K. హేమాంబరధర రావు | దర్శకత్వం: B. పురుషోత్తం

కా॥ శోభనబాబు, గీతాంజలి, పద్మనాభం, వాణిశ్రీ, రమణారెడ్డి, పేకేటి శివరాం, కాంతారావు, ప్రభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ బాగయ్య.

ప్రభాత్ (హైదరాబాద్) | రాజేశ్వర్ (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

11వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య | సంగీతం: ఘంటసాల

కా॥ యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

సాగర్ (హైదరాబాద్) | అంజలి (సికింద్రాబాద్)

ఆటలు: 2-15, 6-00, 9-30

5వ వారం

లక్ష్మీటాకీస్-(వరంగల్)

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

వేలకొలది హృదయాలు ఒక్కటిగా స్పందిస్తున్నాయి
చిన్న చిన్న వాగులు సాగర గర్భంలోకి ప్రవహిస్తున్నాయి.

విభిన్న జాతులతో కూడిన నేటి మన సంఘం కూడా యిలాగే ఉంది. ఈ మన సంఘం స్వాతంత్ర్యాన్ని గలిగి ఉండి శాంతి సౌజన్యాలతో జీవిస్తోంది. ఈ సంఘముకోసం పాటుబడి పోరాడటం, నిలబెట్టడం అవసరం. జ్ఞాపకముంచుకోండి. ఈ సంఘానికి మీరెంత ప్రధానమో మీ పొరుగువారు కూడా అంత ప్రధానమే.

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

ఉజ్జయినిలో ఎస్.ఎస్.పి. చైర్మన్‌తోపాటు నలుగురు అరెస్టు

ఉజ్జయిని, మే 11

గత రాత్రి ఇక్కడ మధ్యప్రదేశ్ ఎస్.ఎస్.పి. శాఖ చైర్మన్ డా॥ హరిరాం దౌతేతో పాటు నలుగురు వ్యక్తుల్ని పోలీసులు అరెస్టుచేశారు.

ఇక్కడలరుగతున్న "ఎన్టర్ సప్తాహం" వాదస్థలంలో గతరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో డా॥ దౌతే మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిని తొలగించాలని డిమాండ్ చేశారు.

ఉజ్జయినినగరం జనసంఘకార్యదర్శి శ్రీ శాకుర్‌లాల్ తెత్వానీ కూడా అరెస్టు జాబితాలోవారిలో ఉన్నారు.

బహిరంగ సభలో ఈ నాయకులు ప్రసంగించిన తర్వాతముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా రిక్షాలోమ్మనుతగలబెట్టారు, అకస్మాత్తుగా వెంటనే అరెస్టుజరిగింది.

రేపే గొప్ప విడుదల

మ్యాటినీతో ప్రారంభం

రీగల్ — ఖైరతాబాద్ — ఆటలు: 3-00, 6-30, 9-30

రీహాత్ — ముషీరాబాద్ — ఆటలు: 3-00, 6-30, 9-30

—ఉషా ఫిల్మ్స్ రిలీజ్

కరువుదేవి ఇనుపకాగితిలో ఒరిస్సా జిల్లాలు

(యు.పి. ప్రత్యేక ప్రతినిధి)

లక్నో, మే 11

కరువుదేవి ఇనుపగజ్జెలతో ఒరిస్సా మీదకు విజృంభించింది. సుమారు 0 లక్షల మంది ప్రజలు దుర్భరమైన జీవనములోనూ, జీవనపరిస్థితులలోనూ మలమల మాడుతున్నారు— 11 జిల్లాలలోనూ ఆరుజిల్లాలలో జరిగి పరిస్థితి గతవారం సంవత్సరాలలోనూ ఇటువంటి కరువును గూర్చివినలేదని తరు ఇంతవరకటి జీవిత కాలంలో చూడలేదని అంటున్నారు కడ వృద్ధులు.

ఉపగ్రహ ప్రజలు ఆకలితోఅల్లాడుతూ ఆకలిబాధలు కూడిన వార్తలు రాష్ట్ర రాజధానిచేరుతుంటే "ఉపాధులు లేకపోవడం జీవనం వలన సంక్షోభించిన కారణాలు పరిశీలించి ఆకలిబాధలోవున్నవారికి సాయపడుతుంటే, ఇప్పటికే పోషణలేక పోవటంవలన సంక్షోభించినవారు ఆకలిబాధలోవున్నవారు, ఇప్పటికే ఆకలిబాధలోవున్నవారు, ఉత్కళ ప్రదేశ్ ప్రజలు, అనేకమంది కడుపు నిండా అన్నం లేక, కనీసం పశువులు తినే గడ్డిని తినటంతో అనారోగ్యానికి గురయి, ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే ఎంతోమంది ప్రజలు ఆకలితో అలమటించి పోతున్న ప్రజలలో నైతికమైన విశ్వాసాన్ని అడుగు పెట్టుకొనుచున్నది. కొన్నివేలమంది ప్రజలు తమ ఇళ్లు వదిలి వేరే ఊరికి, ఆకస్మికంగా రాష్ట్రానికి వలసపోయినట్టే మీరేదని. కరువుదేవి వేసే జాడుతమ వద్దవున్న మిగులు ధాన్యంతో కరువుల దేవిని తరిమికొట్టామని, కరువు నివారణలో విధుల్ని గూర్చి అందోళన చెందవలసిన అవసరంలేదని హామీ ఇచ్చారు. మరి ఇంతలో పరిస్థితులు జారుమారయి, కేంద్రం నుంచి సహాయము లభించకపోతే జాతి జాతి జాతీ ఇస్తామనటంలో అంతరార్థమేమిటో తెలియటంలేదు. అయితే తెలుసు పనుకుంటున్నవారు ప్రభుత్వపాలనా విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఏటా వసంతంలో వానలువచ్చుతుంటే ఒరిస్సా మిగులురాష్ట్రమేఅవుతుంది. ఏడాదికి 35 నుండి 45 లక్షల టన్నుల వరిపండుతుంది. దీంలో మిగులు మూడు లక్షల టన్నులతరుగు రాష్ట్రానికు ఎగుమతి చేయటము పరిపాటి ప్రభుత్వం చూపుతున్నఅంతేల్లో వస్తుటం జరిగితే, ప్రభుత్వ రిజర్వులో లక్షటన్నులకుపోయినా మిగ్గుముపుండి తీరాలి. అయితే వీటిలో ఒక్కగింజా కరువుజిల్లాలకు చేరలేదనటంలేదు. మరి ప్రభుత్వంచూపే లెక్కలు తప్పా లేక లక్షటన్నులు మరో విధంగా వెళ్ళిపోయాయా?

జాతీయదేవత కౌరిలో విరిసివున్న అరు జిల్లాలలో కలహాదీ జిల్లా వాసుల పరిస్థితి చెప్పలేనంత దుర్భరంగాఉంది. ఈజిల్లాతోపాటు నవపాలా జిల్లా మరీ విషాదకరమైన పరిస్థితిలోవుంది. ఈ రెండు జిల్లాలలోనూ వర్షాభావం వలన తేలిందేమంటే, యిప్పటికీయినా ప్రభుత్వము వెంటనేపూనుకొని అనధికారసంస్థల సహకారంతో కరువుబాధితులకు సత్వర సహాయంఅందకపోతే మునుముందు లోగా అపారమైన ప్రాణనష్టానికి కారణమవుతుంది.

అలే ఇప్పుడు ఆ జిల్లాలు లేవని కాదు. పైన చెప్పిన రెండు జిల్లాలలో ముఖ్యంగా రోజూ కూలీలు సహాయ్యాయి అయితే ఒకవేళలు ఆకలి వలన కాదు తుధారిని తీర్చుకోటానికి రాళ్ళపలు పిచ్చి పిచ్చి దుంపలుఉడకబెట్టుకొని తినటము వలన జీర్ణకోశ సంబంధులు ప్రజలు మరణిస్తున్నది కేరళము పేరహారే కాదు, మధ్యతరగతిలో ఉన్నవారి పరిస్థితి అలాగే ఉంది ఉన్నవారి, అమ్ముకుని యిరితినటానికి కేదొరక్కపోవటము వలన అకలి అనుభవిస్తున్నారు. యే ప్రాంతానికి వెళ్ళినా ఆకలిచిక్కు, ఎముకలు పెట్టుకొని చూపుతూ ప్రజలు తుంటే అన్న వయసులవారూ ఎదురయ్యారు పరిస్థితులయ్యారు కారణాలు ధనికులు అన్న పూర్ణలయిన భారతమాత ఒకరు పోయినా తిరిగి అందిస్తుంటే మరొకరు ఆదుగో ఒడువు తడుక్కుపోతున్నది, హృదయము ప్రక్కలయిపోతున్నది కాని ఏమిచేయటము! ఇది ఒకరూ ఇద్దరి వలన సాధ్యమయ్యేదా! ఒకపూట భోజనంపెట్టే తీరిపోయేదా!

అయితే ప్రభుత్వము కరువు నివారణకు, జాతీయాధికులకు సహాయము చేయటానికి కృషిచేయటము లేదనటం లేదు ఫలితము, వారి కృషి వీరిని చేరటము లేదు; చేరింది అంటటము లేదు: కరువు నివారణ పథకాలలో కరువు ప్రాంతమువారికి పని కల్పించే విషయం ఇలాగే ఉంది కంట్రాక్టర్లు తమవారికే పని కల్పిస్తున్నారు, అసలు యీ పనులు ఎవరి కోసము కర్రేశ్.చిండ్డవో అర్థము కాకుండాపోతుంది. అర్థమునకు కోటాకి వారి స్వార్థము అడ్డుతగులుతూ ఉంది. అన్ని జిల్లాలలోనూ జాతీయాధికుల సహాయముగా ప్రభుత్వము ఒక కోటి రూపాయలు మంజూరు చేసి ఇది చాలదని, ఒక్కకలహాదీ జిల్లాకే కోట్లరూపాయలు కావాలని ఉన్నతాధికారులు కోరారు రహస్యముగా అన్నారు.

నీరు తూడా ఒక సమస్య అయింది. గంగాజలాన్ని కలించిందన్నట్లు, మంచినీరే దుర్వాసన ఎత్తయిన ప్రాంతాలలో బోరింగ్ ట్యూబ్ బావులనేవి కలగాలనే భావించాలి. అయితే రాష్ట్ర ఆరోగ్య శాఖ వారు ఆకడక్కడా పల్లపు ప్రాంతాలలో చేదబావులు తవ్వారు. ఇవి చాలావరకూ ఉపయోగపడుతున్నదుకు ఆశాఖకు ఈ పరిస్థితిలో కృతజ్ఞతలే తెలిపాలి.

ఇంతా గడ్డురోజులు ముందున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వము తగుచర్య తీసుకొని, వ్యవసాయ పథకాల్ని అమలుపరిస్తే, వ్యవసాయ కార్మికులకు, చిన్నతరహా రైతులకు వచ్చే సర్దాలాలములో కొంత ఉపాధి కలగుతుంది లేదా విషమ పరిస్థితి మాల్లో ఎదుర్కొనాల్సి వస్తుంది.

నిరుద్యోగ భీమా పథకానికి ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మే 11

ఉద్యోగాలలో వుంటున్నవారుగాని ఉద్యోగులయ్యే అవకాశముపోయే వారికి ఒక ప్రత్యేక నిరుద్యోగ భీమాపథకము క్రింద సహాయముచేసేవిధానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ అంశాన్ని నేడు లోక్‌సభలో కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ

దక్షిణ రోడీషియాలో బ్రిటిష్ కపటనాటకం

దక్షిణ రోడీషియా జాతీయవాదుల ప్రభుత్వాధిపతి ఇయాన్‌స్మిత్ ఇటీవల "డిక్లేర్డ్" అనే పరిమ ఆర్డినెన్స్ ప్రకటన ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో దక్షిణ రోడీషియా "దిగ్బంధన" అనే దాని తల్లి అక్కడి ప్రభుత్వానికి ఎలాంటి హాని కలగడము లేదని చెప్పాడు, "మాకు టాంకర్లు లేకుండానే మేము పని గడుపుకోవ గలుగు తున్నాము. ఇకముందుకూడా అలానే గడుపుకోవగలం" అన్నాడు, ఇయాన్‌స్మిత్.

దక్షిణ రోడీషియాకు స్వతంత్రత లేకుండా పల్లపు ప్రభుత్వము పెట్టిన ఆంక్షల వల్ల ఆయిల్ పరిశ్రమలు ఏమీ కలుగ లేదని యిన్నాళ్ళు వస్తున్నాయి. రోడీషియాకు తమకు వచ్చే పల్లపుకంపెనీలు అనివేస్తే తల్లకిందు అయి పోతుందని బాడ్ అనుకుంటాడు. "తమకుకు సంబంధించిన పోరాట పథకం యేదైనప్పుడు పుట్టుంటో వస్తుకుయ్యేవరకు ఆటు లాగకోగాని, ఇటు పాలిస్తారి గాని గడారియ కుయిన సంప్రదింపులకు దిగకు" అని గత పిలవరిలో "సకలమిస్టు" అనే బ్రిటిష్ వారకుతిక వాసిగాడు.

చమురు రవాణాపై పెట్టిన ఆంక్షల వల్ల పని ఆగి పోతుందని ఆశపెట్టుకున్న విల్సన్, "స్మిత్ తన పాలనకు చట్టవిరుద్ధమనుకుంటాడు గుర్తించి అత్యధిక సంఖ్యాక ఆఫ్రికన్ల హక్కులనట్ట గౌరవం చూపేవరకు తాను స్మిత్‌తో సంప్రదింపులకు దిగనని" అనేక పాట్లు డాబులు చెప్పుకొన్నాడు కాని ఇప్పటి వరకూ పాలిస్తారిలో వ్యాయ విగ్రహంగా అధికారాన్ని చేతిక్రింద కొన్న జాతీయవాదులు లొ గడము లేదు స్మిత్ తన మిత్ర దేశాలయిన దక్షిణ ఆఫ్రికా పోర్చుగల్, అమెరికా, బ్రిటన్‌లతో సహా మరికొన్ని దేశాల పైన నమ్మకం పెట్టుకొని చమురు, చమురు పదార్థాల సరఫరాలను ఏర్పాటుచేసుకొని విల్సన్ ఆంక్షలను సమ్మెయ గలిగాడు

మార్చి 27న తేదీన, స్మిత్ ప్రభుత్వానికి, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య అధికార సంప్రదింపులను గాను ప్రారంభించ లోకున్నామని విల్సన్ ప్రకటించినప్పుడు అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఇంతవరకు చెప్పిన విషయాల దృష్ట్యా యీ ప్రకటన యొందుకు ఆశ్చర్యం కలుగజేస్తున్నదో అర్థము కాకపోవచ్చును అరిక రంగం పిచ్చి స్థం అయ్యే పరిస్థితుల వెదుర్కొన్న స్మిత్ కోరికపైనే యీ సంప్రదింపులు ప్రారంభిస్తున్నామని విల్సన్ ఆతనిమిత్రులు కమ్మిగతవారికి ఎంత హామీలుకున్నప్పటికీ గా ఇంప్రదేశ గముతో పటా పనుర్థవంతమయిన గట్టి చర్యలను తీసుకోవాలని యీ దేశాల ప్రభుత్వాలు రాలా కాలముగా డిమాండుచేస్తున్నాయి. ఇటీవల ఒక నారము రోజుల క్రితమే పన్నెండు ఆసియా-ఆఫ్రికా రాజ్యాల పట్టుదల ఫలితముగా ఐక్య రాజ్య సమితిలోని ప్రత్యేక సంఘము బ్రిటన్ దక్షిణ రోడీషియాలో బలప్రయోగముతో పటా పనుర్థవంతమయిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దక్షిణ రోడీషియాలో అల్ప సంఖ్యాకుల పాలనను అంతమొందించాలని ఆ తీర్మానంలో కోరబడింది దక్షిణ రోడీషియాలోని పరిస్థితులు అంతర్జాతీయ శాంతి భద్రతలకు ప్రమాదం కలుగజేస్తున్నవని పేర్కొనబడింది.

సంప్రదింపులకు తిరిగి ప్రారంభించడానికి బ్రిటన్ తీసుకొంటున్న చర్యలను ఆఫ్రికన్ దేశాలు, దక్షిణ రోడీషియాలోని సంఖ్యాధిక్యతగలిగిన జాతీయ ప్రజలు ప్రయోగశాలకు పోలికగా స్మిత్ ప్రభుత్వముతో రాజీ చేయుటకు ఒక ప్రయత్నముగా పరిగణిస్తున్నారు. విల్సన్ చర్యలను యిలా అనదగ్గట్టుకు వాస్తవము గానే వున్నది. రోడీషియా విషయంలో ఆఫ్రికన్ రాజ్యాల దృక్పథానికి, బ్రిటన్ దృక్పథానికి మధ్య వున్న మౌలికమయిన భేదానికి యిది మరొక నిదర్శనం. జాతీయవాదుల ప్రభుత్వం అణచివేయాలని ఆఫ్రికన్ దేశాలు కోరుతున్నాయి కాని బ్రిటిష్ ప్రభుత్వం జాతీయవాదుల ప్రభుత్వాన్ని అలా వేయాలని. స్థానిక జనాభాకు ఏవో కొన్ని సదుపాయాలు మాత్రం కల్పించాలని పరితపిస్తున్నది. యు పి ఎల్ పార్టీలోని వామపక్షవాదులు ఆఫ్రికన్ దేశాల్లో ఆందోళనను కలుగజేసింది. దక్షిణ రోడీషియా జాతీయవాదులు ఆఫ్రికన్ దేశాలు కోరినట్ట